సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
గురువారం 17, అక్టోబర్ 2024 పేజీలు - 8

# ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రులు







**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మొదటి పంట కాలంలోనే 31 వేల కోట్ల రూపాయల రైతుల రుణమాఫీని చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ఎల్బిసీ బత్తాయి మార్కెట్ యార్డ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గడచిన 5 సంవత్సరాలలో రైతుకు ఏ బ్యాంకులో ఎంత బాకీ ఉన్నా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నదని, క్యాబినెట్ నిర్ణయం ప్రకారం 22 లక్షల తెల్ల కార్డులు కలిగిన రైతులకు మిగతా 7లో

# నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద

## సాగర్ ప్రాజెక్ట్ 8 గేట్లు ఎత్తివేత



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : కృష్ణానది పరివాహక ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం బుధవారం సాయంత్రానికి 590 అడుగులకు గాను 590 అడుగుల నీటిమట్టాన్ని ప్రాజెక్టు అధికారు మైంటైన్ చేస్తున్నారు. కాగా గరిష్ట స్థాయి నీటిమట్టం 312 టీఎంసీలకు గాను ప్రస్తుతం 312 టీఎంసీల నీటిని కలిగి ఉంది. ప్రస్తుతం సాగర్ ప్రాజెక్టు ఎనిమిది క్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేరకు పైకి ఎత్తి 64,800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కాగా ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నుండి ఒక లక్ష 1,08782 క్యూసెక్కుల వరదనీరు సాగర్ జలాశయానికి వచ్చి చేరుతుంది. ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 28, 907 క్యూసెక్కుల నీటిని విద్యుత్ ఉత్పత్తి అనంతరం దిగువ విడుదల చేస్తున్నారు. లెఫ్ట్ కెనాల్ ద్వారా 6022 క్యూసెక్కులు, రైట్ కెనాల్ ద్వారా మిగతా 5లో

# అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రాన్ని దేశంలోనే ముందు ఉంచుతాం

## నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు



**ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో**

అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ముందుంచేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నల్గొండ ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఒకరోజు పర్యటనలో భాగంగా బుధవారం అయన నల్గొండ జిల్లా నిడమనూరు మండల కేంద్రంలో నిర్వహించిన నిడమనూరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గత ప్రభుత్వ హయాంలో దారితప్పిన పాలనను గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగానే రైతులకు 2 లక్షల రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం జరిగిందని, ఇప్పటివరకు 18,000 కోట్ల రూపాయలను రైతుల అకౌంట్లలో జమ చేసామని, దీపావళి లోపు తెల్ల కార్డులు లేని నాలుగు లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో 2 లక్షల రూపాయలు జమ చేస్తామన్నారు. 2 లక్షల రూపాయలకు మించి రుణాలు తీసుకున్న వారికి కూడా రుణమాఫీ చేస్తామని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తమ ప్రభుత్వం ఒకే పంట కాలంలో పెద్ద మొత్తంలో 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. నల్గొండ జిల్లాలో ఎస్ఎల్బిసి టన్నేల్ ద్వారా జిల్లా అంతటికి సాగు నీరు అందిస్తామని తెలిపారు .రాష్ట్రంలో రైతుబంధు, పంటల బీమా, రైతు భరోసా ఇస్తామని తెలిపారు. రైతులు ఆయిల్ ఫామ్ తోటలను పెద్ద ఎత్తున సాగు చేయాలని, మిగతా 6లో

# పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలి

## – కలెక్టర్ హనుమంత్ కే.జండగే



వివరాలు 5లో

# అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ ముందజ

## మంత్రులు తుమ్మల, కోమటిరెడ్డి





నిడమనూరు, మేజర్‌న్యూస్ : అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే ముందుంచేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి, నల్గొండ ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఒకరోజు పర్యటనలో భాగంగా బుధవారం అయన నల్గొండ జిల్లా నిడమనూరు మండల కేంద్రంలో నిర్వహించిన నిడమనూరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గత ప్రభుత్వ హయాంలో దారితప్పిన పాలనను గాడిలో పెట్టేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఇందులో భాగంగానే రైతులకు 2 లక్షల రూపాయల లోపు రుణాలను మాఫీ చేయడం జరిగిందని, ఇప్పటివరకు 18,000 కోట్ల రూపాయలను రైతుల అకౌంట్లలో జమ చేసామని, దీపావళి లోపు తెల్ల కార్డులు లేని నాలుగు లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో మిగతా 6లో

## ఆసరా పెన్షన్‌లు మంజూరు చేయాలి



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : ఆసరా పెన్షన్ (చేయూత) మంజూరు చేయాలని భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మన్నె శ్రీధర్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. గడచిన గత సంవత్సరకాలం నుండి వృద్ధులకు, వికలాంగులకు, వితంతు, ఒంటరి మహిళలకు ఒక్క పెన్షన్ మంజూరు కాలేదని అన్నారు. పెన్షన్ మంజూరు అవుతుందనే ఆశతో పేద ప్రజలు ఎదిరిచూస్తున్నారని, కాని కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలను అడియాశలు చేస్తుందన్నారు. 6 గ్యారంటీలలో భాగంగా వృద్ధులకు 4000, వికలాంగులకు 6000 ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ మాయమాటలకు ప్రజలు బలైనారని విమర్శించారు. ఇకనైన ప్రభుత్వం మేలుకొని పెన్షనల్‌లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.


## గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమం



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం గ్రామీణ మంచినీటి సహాయకులకు నాలుగు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఆర్డబ్ల్యూఎస్ఈఈ రవికిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరంలో పంపు రిపేరు,సింగల్‌ఫేస్,త్రిఫేస్ మోటార్ల రిపేరు, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, పైప్ లైన్ లీకేజీలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో ఏదైన నీటి సమస్య ఏర్పడిన వెంటనే అప్పటికప్పుడే మరమ్మతులు చేసుకునే విధంగా తోడ్పడేందుకు మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ క్యూసీ డిఈఈ బాలమణి, గ్రేడ్ డిఈఈ అరుణ గ్రేడ్ఈఈ స్వాతి, ఎంపీఓ మజ్జిత్, సూపరింటెండెంట్ హరిశివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బొక్క జైపాల్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్: మండలంలోని రావిపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు ఆవుల్ల కొమురయ్య కుమారుడి వివాహానికి రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి బుధవారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కొంతం లింగయ్య గౌడ్,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్ రెడ్డి,మండల పార్టీ ఉపాధ్యక్షులు కొంత భాస్కర్ గౌడ్,గ్రామశాఖ అధ్యక్షులు ఆవుల రమేష్,బానోతు నరేందర్,బద్దం శేఖర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# స్కూల్ అసిస్టెంట్ పోస్టులు బీఈడీ అభ్యర్థులతో భర్తీ చేయాలని వినతి



### బీఈడీ విద్యార్థుల సంఘం జిల్లా అధ్యక్షులు జక్కి నగేష్

బీబీనగర్, మేజర్‌న్యూస్ : డీఎస్సీ 2024లో ఉద్యోగ నియామకాల్లో బీఈడీ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని రాబోయే డీఎస్సీలో న్యాయం చేయాలని బీఈడీ విద్యార్థుల సంఘం జిల్లా అధ్యక్షులు జక్కి నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తహసీల్దార్ శ్రీధర్‌కు బీఈడీ అభ్యర్థుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జక్కి నగేష్ మాట్లాడుతూ ఎస్టీటీ అభ్యర్థులు స్కూల్ అసిస్టెంట్‌లో ప్రమోషన్ ఇవ్వడం వలన ఎస్ఎం పోస్టులు చాల తగ్గిపోయాయని, బీఈడీ అభ్యర్థులకు మాత్రం ఎస్టీటీకి అవకాశం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా రెండు శాతం జనాభా లేని వాళ్ళకు పదిశాతం ఈ డ బ్ల్యూఎస్ రిజర్వేషన్ ఇవ్వడం వల్ల ఎక్కువ నష్టం వాటిల్లిందన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ రిజర్వేషన్ తర్వాత జనరల్ కోటాలో ఈ డబ్ల్యూఎస్ వారికి అవకాశం ఇవ్వాల్సి ఉండగా టోటల్ పోస్టుల్లో పదిశాతం ఇవ్వడం సమంజసం కాదన్నారు.ఎస్సి వర్గీకరణ చ ట్టం వరకు గ్రూప్ పరీక్షలన్ని వాయిదా వేయాలని త్వరలో జరగబోయే గ్రప్ 1.2.3 పరీక్షలతో పాటు గ్రప్4 ఫలితాలను ఆపాలని ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తి అయిన అమల్లోకి వచ్చాక తిరిగి గ్రూప్ పరీక్షలు నిర్వహించాలన్నారు.అలాగే ఎస్సీ వర్గీకరణ తర్వాతే నియామకాలు చేపడుతానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏక పక్షంగా డీఎస్సీ నియామకాలు చేయడంతో మాదిగ అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. స్కూల్ అసిస్టెంట్ అభ్యర్థులకు ఎస్టీటీలో అవకాశం లేదన్న సుప్రీంకోర్టు తీర్పు రద్దు కోసం అసెంబ్లీ తీర్మానం చేయించాలని,వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయాలని తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో బీఈడీ అభ్యర్థులు బద్దం జ్యోతి,సోము మహేష్,దాసరి అజయ్‌కుమార్ ఉన్నారు.

## పనుల నాణ్యతలను పరిశీలించిన మున్సిపాల్ అధికారులు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఇటీవల భువనగిరి మున్సిపాలిటి పరిధిలోని పలు వార్డులలో జరిగిన పనుల నాణ్యతలను, ప్రమాణాలను క్వాలిటీ కంట్రోల్ అధికారులు చెక్ చేసి, వాటిని తనికిల నిమిత్తం ల్యాబ్‌కు పంపినట్లు తెల్పారు.

## ఐద్వా తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహసభలను జయప్రదం చేయండి

### - బట్టుపల్లి అనురాధ

భువనగిరి మేజర్‌న్యూస్‌:అక్టోబర్ 21,22,23 వ తేదిలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో జరుగుతున్న ఐద్వా తెలంగాణ రాష్ట్ర మహసభలను జయప్రదం చేయాలని కోరుతు భువనగిరి పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాటలాడుతు 21వ తేదిన జరుగుతున్న భారి బహిరంగ సభకు ఐద్వా జాతీయ నాయకురాలు, మాజీ పార్లమెంట్ సభ్యులు బృందాకరత్ పాల్గోంటున్నారని తెల్పారు. అందుకు మహిళలు అధిక సంఖ్యలో పాల్గోని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి,ఐద్వ నాయకురాలు సునీత,పద్మ, అంజలి, పుష్ప, కరుణ, మంగ తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కలెక్టరేట్ పరిపాలన అధికారిగా భానోత్ నెహ్రూ



భువనగిరి, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా డిస్ట్రిక్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్‌గా (డిపివో)పదవి భాధ్యతలను చేపట్టిన పెద్దపలుగు తండా(గుర్రాల దండి) గ్రామానికి చెందిన భానోత్ నెహ్రూకు సంద ర్భంగా ఎల్ఎచ్‌పిఎస్ నాయకుడు ధరావత్ రాజు నాయక్ శుభాకాంక్షలు తెల్పారు.

## సమాజ సేవలు గుర్తించి రతన్ టాటాకి భారతరత్న ఇవ్వాలి

### సామాజిక ఉద్యమకారులు ఉప్పుల మధు యాదవ్



మోతె, మేజర్‌న్యూస్ : దేశం కరోనాతో పోరాడుతుంటే వందల కోట్ల రూపాయలు సాయం చేయడమే కాకుండా... ఒకవేళ నా దేశం ఏదైనా కష్టాల్లో ఉంటే 1500 కోట్లు కాదు.. మా ఆస్తి మొత్తం నా దేశ ప్రజలకు ఇస్తా అన్న గొప్ప మానవతావాది రతన్ టాటా అని సామాజిక ఉద్యమకారులు ఉప్పుల మధు యాదవ్ అన్నారు. అంతటి మహోన్నత వ్యక్తికి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రధానం చేసి గౌరవించాలని ఆయన అన్నారు. భారత పారిశ్రామిక దిగ్గజం, సామాజికవేత్త రతన్ టాటా ఏ ప్రకృతి వైపరిత్యం వచ్చినా ముందుండి సాయం అందించే గొప్ప మానవతావాది, ట్రస్ట్ ద్వారా అనేక సేవాకార్యక్రమాలు అందించిన ప్రముఖ పారిశ్రామికవేత్త రతన్ టాటా అని ఆయన పేర్కొన్నారు. టాటా గ్రూప్‌తో లక్షలాది కుటుంబాలలో ఉపాధి కల్పించి వెలుగులు నింపారు. విలువలకు కట్టుబడిన మహానుభావుడు రతన్ టాటా అని ఆయన అన్నారు. దేశంలో అనేక సంస్థలు కంపెనీలను నెలకొల్పి ఎలాంటి లాభ ఆపేక్ష లేకుండా సమాజ సేవ కోసం అనేక మందికి ఉపాధి ఉద్యోగాలు కల్పించారు. రతన్ టాటా నిస్వార్థమైన ప్రజాసేవను గుర్తించి కేంద్ర ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డును ప్రధానం చేసి గౌరవించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన కోరారు.

### ఏడిఏ ఆధ్వర్యంలో

## పెస్టిసైడ్ డీలర్ల సమావేశం



మండలంలోని రైతు వేదికలో ఏడిఏ యల్లయ్య ఆధ్వర్యంలో పెస్టిసైడ్ డీలర్ల సమావేశం జరిగింది. పెస్టిసైడ్ డీలర్లు పాటించాల్సిన నియమాలు, నిబంధనల గురించి ఏడీఏ ఎల్లయ్య వివరించడం జరిగింది. పెస్టిసైడ్ స్టాక్ బుక్, పెస్టిసైడ్ లైసెన్స్, పెస్టిసైడ్స్ స్టాక్ రిపోర్ట్ తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఓ అరుణ, మండల పరిధిలోని అన్ని పెస్టిసైడ్ షాప్స్ డీలర్స్ పాల్గొనడం జరిగింది.

# రోడ్ల మరమ్మతులకు నిధులు కేటాయించాలి

### - సిపియం



గుండాల, మేజర్‌న్యూస్ : గుంతలమయంగా మారిన బీటీ రోడ్లకు మరమ్మత్తులు చేసి మట్టి రోడ్లకు డాంబర్ వేయాలని సిపిఎం గుండాల మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సీతారాంపురం సిపిఎం గ్రామశాఖ సమావేశం కొలిచెలిమ అబ్బయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సంధర్భంగా మద్దెపురం రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే సీతారాంపురం గ్రామాన్ని దత్తత తీసుకున్నప్పటికీ ఆలేరు-గుండాల మండలాలను కలుపుతూ వెల్మజాల నుండి రామారం వరకు ప్రధాన రహదారిగా ఉన్న ఈ రోడ్డు మరమ్మతులకు నోచుకోలేదని విమర్శించారు. గుండాల నుండి నూనెగూడెం మీదుగా ఎస్‌జె రోడ్డువరకు, గుండాల నుండి గంగాపురం మీదుగా ఎస్‌జె రోడ్డు వరకు రోడ్లన్ని గుంతలమయంగా మారడం వల్ల ప్రతినిత్యం ఆర్టీసీ బస్సుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులతో పాటు ద్విచక్ర వాహనాలు,ఆటో ప్రయాణికులు ఆయా గ్రామాల, రైతులు, వ్యవసాయ కూలీలు,మహిళలు, విద్యార్థులు దారిలో ప్రయాణించడానికి నరకయాతన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్ల కక్కుర్తి,అధికారుల అలసత్వం వల్ల గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రోడ్లు కొద్ది కాలానికే ధ్వంసం అయ్యాయని విమర్శించారు. అదేవిధంగా గుండాల నుండి వస్తాకొండూరు,గంగాపురం నుండి మరిపడిగ,రామారం నుండి అంబాల వరకు ఉన్న మట్టి రోడ్లను డాంబరు రోడ్లుగా మార్చేందుకు తగినన్ని నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న ఉచిత బస్సు సౌకర్యం వల్ల పెరిగిన రద్దీని దృష్టిలో ఉంచుకొని అదనపు బస్సుల సంఖ్యను పెంచి రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పోతరబోయిన సత్యనారాయణ,నోముల సంపత్, మదన్మోహన్,వేణు, రాజు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కమిటీలను అఖిలపక్ష కమిటీలుగా మార్చాలి

### పాలక వీడు మండల కేంద్రలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి



కందగట్ల అనంత ప్రకాష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల్లో భాగంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడానికి లబ్ధిదారులు నిర్ణయించడానికి ఇందిరమ్మ కమిటీల పేరిట అంతర్లీనంగా వీటిని కాంగ్రెస్ కమిటీలుగా మార్చి వేసే కుట్రలో భాగమేనని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ తెలిపారు. లబ్ధిదారుల ఎంపిక న్యాయంగా పేదవారికి లబ్ధి జరగాలంటే ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన మార్గదర్శకాలు అమలుతో పాటు అన్ని రాజకీయ పక్షాలను చేర్చి అఖిలపక్ష కమిటీలుగా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం వారి కంటే ముందు కాంగ్రెస్ పాలనలో ఇందిరమ్మ ఇళ్లను ఎద్దేవాచేసి కెసిఆర్ పేదలకు ఇవ్వకపోగా తన తొమ్మిదేళ్ల పాలనలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టి లబ్ధిదారులను నిర్ణయించకపోవడం దారుణ విషయమని ఆయన అన్నారు. అదే సందర్భంలో కాంగ్రెస్ ప్రభుత్వం సొంత విలువ స్థలాలు ఉన్నవారిని ఇందిర ఇండ్ల పేరా ఇల్లు కట్టుకోనడానికి 5 లక్షల ఆర్థిక సహాయం చేయాలని నిర్ణయించిందని అమలు చేసేందుకు గ్రామాల్లో ఇందిరమ్మ కమిటీలుగా నామకరణ చేసి సర్పంచ్/ కార్యదర్శి ఇద్దరు పొదుపు సంఘాల మహిళలు ఓసి ఎస్టీ బీసీల నుండి ఒక్కొక్కరిని కమిటీలో ఉంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఇవన్నీ ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల కనుసన్నల్లో ఇచ్చేందుకు ఈ కమిటీలు వేసిందని ఆయన అన్నారు. లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలంటే రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్‌కు మచ్చ రాకుండా ఉండాలంటే రాష్ట్ర క్యాబినెట్, ముఖ్యమంత్రి పునర్ ఆలోచించి ఇందిరమ్మ కమిటీలను ప్రస్తుతం మార్గదర్శకాలతో పాటు అన్ని రాజకీయ పక్షాల నుండి ఒక్కొక్కరి చేర్చి చేర్చి అఖిలపక్ష కమిటీలుగా మార్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## యాదగిరిగుట్ట లడ్డులో వాడే నెయ్యి సురక్షితం

### దేవస్థానము ఇఓ భాస్కర్ రావు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట దేవస్థానం లడ్డులో వాడే నెయ్యి సురక్షితమని దేవస్థానం ఈవో భాస్కరరావు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. యాదగిరిగుట్ట దేవస్థానం లడ్డు తయారీలో వాడే నెయ్యి శాంపిల్స్‌ని నాచారంలోని స్టేట్ ఫుడ్ లాబరేటరీకి పంపించామని తెలిపారు. అక్కడ నెయ్యి శాంపిల్స్ పరీక్షించిన తర్వాత నెయ్యి సురక్షితమని వారు రిపోర్టు ఇచ్చారని తెలిపారు. నెయ్యిలో ఉండాల్సిన మోతాదులో అన్ని ఉన్నాయని ఎలాంటి ఇబ్బంది లేదని రిపోర్టులో తేల్చారని అన్నారు. ప్రతిరోజు 1000 కేజీలు స్వామివారి ప్రసాదాల కైంకార్యాలకు ఇతరత్రా వాడుతామని ఆయన తెలిపారు. సంవత్సరానికి 15 కోట్ల రూపాయల వ్యాపారం జరుగుతుందని చెప్పారు. గత 40 సంవత్సరాల నుండి మదర్ డైరీ వారు గుట్ట దేవస్థానానికి నెయ్యిని సరఫరా చేస్తున్నారని చెప్పారు. కేజీ 609 రూపాయలు చొప్పున వారు సరఫరా చేస్తున్నారని వారికి టెండర్ ద్వారా నెయ్యి సరఫరాను అప్పగించామని చెప్పారు. వారి టెండర్ కాలపరిమితి 2025 సంవత్సరము మార్చి 31 వరకు ఉందని చెప్పారు. అయితే ప్రభుత్వం విజయ డైరీ వారి నుండి నెయ్యిని తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారని, అయితే మదర్ డైరీ వారి టెండర్ కాలపరిమితి 2025 మార్చ్ 31 వరకు ఉన్నందున ఏ డైరీ నుంచి తీసుకోవాలనే అంశంపై ప్రభుత్వానికి లేఖ రాశామని చెప్పారు. నెలకు వారు రెండుసార్లు మదర్ డైరీ వారు నెయ్యిని సరఫరా చేస్తారని, వారు కూడా వారి సొంత లాబరేటరీలో నెయ్యి శాంపిల్స్ పరీక్షించిన రిపోర్ట్‌తో సహా ఇస్తారని చెప్పారు. ఎప్పటికప్పుడు ఇలాంటి బకాయిలు లేకుండా మదర్ డైరీకి బిల్లులు చెల్లిస్తున్నామని తెలిపారు. ఇకముందు రెగ్యులర్‌గా నెయ్యి శాంపిల్స్‌ను పరీక్షించి భక్తుల మనోభావాలు దెబ్బ తినకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు.

## ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం




యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : 2024 డిఎస్సీ ద్వారా ఎంపికై బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనుపాకలో నూతనంగా నియామకమైన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.వేణుగోపాల్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

## పురుగుల మందు తాగి యువకుడు మృతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : పురుగుల మందు తాగి యువకుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మునుగోడు మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానిక ఇంఛార్జి ఎస్ఐ గుత్తా వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన యాసరాని శివ(24) మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో మోనోక్రోటోపాస్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకొని చనిపోయినాడనీ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. మతుని తండ్రి యాసరాని వీరయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడంనకు విరాళం



యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానమునకు రామ కృష్ణారెడ్డి లింగారెడ్డి వారు శ్రీ స్వామి వారి దివ్య విమా న గొపురమునకు బంగా రు తాపడం నిమిత్తము బుధవారం రూ.2,00,116 విరాళము చెక్కును కార్యనిర్వహణాధికారి భాస్కర్ రావుకి అందజేశారు.

### ఈనెల 18న ఇంద్రపాల్ నగరంలో జరిగే

## మూసి ప్రక్షాళన సమావేశ స్థలపరిశీలన




రామన్నపేట, మేజర్‌న్యూస్ : భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఆధ్వర్యంలో మండలంలోని ఇంద్రపల్ నగరం గ్రామంలో ఈనేల 18న నిర్వహించనున్న మూసి ప్రక్షాళన కార్యక్రమం స్థలాన్ని బుధవారం చామల కిరణ్ కుమార్ రెడ్డి సోదరుడు చామలఅనిల్ రెడ్డి, నల్గొండ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు గంట్ల వేణుగోపాల్ రెడ్డి, కే.కిషోర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీపూస బాలమణీ బాల నర్సింహా, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పూస బాలకిషన్, మాజీ ఉప సర్పంచ్ గార్ధసు సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెద్దగోని వెంకటేష్, బంధారపు వెంకటేష్, పబ్బు రమేష్, జోగు నర్సింహా, రచకోండ అంజయ్య, నల్లశంకరయ్య, శివగల్లు ముత్యాలు, మంటి మల్లేష్, గర్ధాసు రాఘవులు, మేకల నరేష్, గర్ధాసు వేణు, పబ్బు మశ్చేందర్, రుద్రాల విక్కీ, కేస వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలకు నాగలిని బహుకరించిన రాజా రమేష్ యాదవ్



హాలియా, మేజర్‌న్యూస్ : లక్ష్మీ నరసింహ గార్డెన్స్‌లో హాలియా మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారంలో జిల్లా మంత్రికి, జిల్లా ఇన్చార్జి మంత్రికి స్థానిక పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులతో కలిసి రైతు గుర్తుగా నాగలిని బహుకరించిన నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


## రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన కళాశాలలు




దేవరకొండ, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ,పీజీ కళాశాలలు సోమవారం నుంచి బంద్ పాటిస్తున్నాయి. అందులో భాగంగా మూడో రోజు బుధవారం దేవరకొండ, కొండమల్లేపల్లి అన్ని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు దేవరకొండ బస్టాండ్ దగ్గర రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రైవేట్ కళాశాలల యాజమాన్యం తరపున గుద్దేటి జంగయ్య మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం విద్యార్థులకు ఉపకార వేతనాలు, కళాశాలలకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వకపోవడంతో యాజమాన్యాలు కళాశాల నడపలేకపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి రోజు ఏదో ఒక నిరసన తెలియజేస్తూ ప్రభుత్వానికి కనువిప్పు కలిగి బకాయిలు వెంటనే విడుదల చేసే వరకు మా పోరాటం ఆగదని తెలియజేసారు. ఈ యొక్క నిరసన కార్యక్రమంలో దేవరకొండ, కొండమల్లేపల్లి కళాశాలలు భవిత, సత్యసాయి, సాహితీ, క్రాంతి డిగ్రీ కళాశాలలు, జెరీన్,బుద్ధ పారామెడికల్ కళాశాలలు, వివేకానంద, గాయత్రి ఒకేషనల్ కళాశాలలు, యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు ఏఐఎస్ఎఫ్ ఆంజనేయులు, ఎస్ఎఫ్ఐ లక్ష్మణ్, యుఎస్ఎఫ్ఐ పర్శరాములు, విద్యార్థుల రాజకీయ పార్టీ నాయకుడు రాంబాబు ఈ యొక్క నిరసన కార్యక్రమంలో పాల్గొని రోడ్డుపై బైఠాయించి కళాశాలల బంద్ కార్యక్రమానికి మద్దతు తెలిపారు. ముందు ముందు జరగబోయే నిరసన కార్యక్రమాలకు మా యొక్క సంపూర్ణ మద్దతు ఉంటుందని విద్యార్థి సంఘాల నాయకులు తెలియజేశారు.

## పూర్వ విద్యార్థులు పాఠశాలకు ప్రింటర్ బహుకరణ

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని పెంచికల్ దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2000 సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు సుమారు 20వేల రూపాయల ఖరీదు చేసే ప్రింటర్‌ను బుధవారం బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎల్.శ్రీనివాసరావు మాట్లాడుతూ పూర్వ విద్యార్థుల, దాతల సహకారంతో పాఠశాలకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను నాణ్యమైన విద్య అందించే ప్రభుత్వ పాఠశాలలో చదివించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# జనవరి-6వ తేది వరకు ఓటర్ సవరణ కార్యక్రమము

### - కలెక్టర్ హనుమంత్ కే.జండగే



భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్‌:ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమమును వచ్చే జనవరి-6 వతేది వరకు, అనంతరం తుది జాబితాను ప్రచరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే జండగే తెల్పారు. బుదవారం మిని మీటింగ్ హల్‌లో జరిగిన వివిధ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా మాటలాడుతు ఈనెల 29వ తేదిన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచరించడం జరుగుతందని తెల్పారు.అందుకు సంబందించిన మార్పులు, చేర్పులను ఈనెల 29 నుండి నవంబర్ 28వ తేది వరకు ధరఖాస్తూలు స్వీకరించబడునని తెల్పారు.వచ్చే డిసెంబర్ 24వ తేదిన మార్పులు తొలగింపులు ధరఖాస్తూలను పరిష్కరించడం జరుగుతందని, వచ్చే జనవరి 6వ తేదిన తుది ఓటర్ల జాబితా ప్రచరించడం జరుగుతుందని తెల్పారు. ఓటరు జాబితాలలో మార్పులు చేర్పులు తొగింపుల కోసం అన్ని పోలింగ్ కేంద్రాలలో తహసిల్దార్, ఆర్డిఓ కార్యలయాలలో, ఓటరు నమోద్ అధికారి కార్యలయాలలో ధరఖాస్తూలు స్వీకరించబడునని తెల్పారు. ఆలేరు, భువనగిరి నియోజకవర్గాలలో తుది జాబితా ప్రచరించడం అనంతరం సెప్టెంబర్ 20వ తేది నాటికి మొత్తం 13,391 ధరఖాస్తూలు స్వీకరించడం జరిగినదని అందులో 8605 అమోదం పోందినాయని, 2407 ధరఖాస్తూలు తిరస్కరించబడినాయని,2377 పరిశీలనలో ఉన్నాయని తెల్పారు. ప్రతి బూత్ కేంద్రంలో బూత్‌స్థాయి ఏజెంట్‌ను నియమించి,వారి వివరాలను జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలని కోరారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ పార్టీల నాయకులు బట్టు రామచంద్రయ్య, బట్టుపల్లి అనురాధ, ఆబోతుల కిరణ్ కుమార్, రత్నపురం బలరాం తదితరులు పాల్గోన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి

### రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్ గౌడ్



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల కేంద్రంలో మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ళ వీరేందర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ భూస్థాపితం అయింది, కాంగ్రెస్ పార్టీ పైన ప్రజల్లో పూర్తి వ్యతిరేకత వచ్చేసింది. తెలంగాణలో మనమే అధికారంలోకి రాబోతున్నాం. మండలంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయండి .ప్రతి క్రియాశీల కార్యకర్త 100 సభ్యత్వాలు చేయించండి .భవిష్యత్తులో పార్టీ బాధ్యతలు స్వీకరించాలన్న ప్రజాప్రతినిధిగా పార్టీ బీ ఫామ్ పొందాలన్న సొంత ఐ డి .లింకు పైన 100 సభ్యత్వాలు చేయాల్సిందే ,ప్రజలలోకి వెళ్ళండి ,ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరిని భారతీయ జనతా పార్టీ కుటుంబంలో చేర్చండి అని అన్నారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లాలు నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు, పోలేపల్లి మాజీ సర్పంచ్ కసోజు బ్రహ్మాచారి, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు సముద్రాల నగేష్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొడ్డాటి .మధు,ఓబీసీ జిల్లా కార్యదర్శి శేఖర్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ జాంగిర్ భాయ్, మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు కుందేళ్ళ. శ్రీశైలం యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జె .అభినవ్ గౌడ్,రాజు, నిలా కార్తీక్,గంగళ. వెంకటయ్య, పలకూర్ల రాజు,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ధరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలి

భువనగిరికలెక్టరేట్, మేజర్‌న్యూస్ ః ఆమ్మ ఆదర్శ పాఠశాలల యమ్.బి రికార్డు నమోద్ పనులు, భూముల లే ఆవుట్ క్రమబద్ధీకరణ పై మండల అబివృద్ధి అధికారులతో కలెక్టర్ హనుమంత్ సమీక్షా సమావేశం నిర్వహించారు. విడియో కాన్ఫరేన్స్‌హల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమమునకు స్ధానిక సంస్ధల ఆదనపు కలెక్టర్ గంగాధర్‌తో కలసి సమీక్షించారు.ఆమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద పూర్తి చేసిన పనులకు సంబందించిన యమ్‌బి రికార్డులను వెంటనే పూర్తి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. భూముల లే ఆవుట్ క్రమబద్ధీకరణ సర్వే ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాలను అనుగుణంగా పేండింగ్‌లో ఉన్న ధరఖాస్తూలను సమగ్రంగా పరిశీలించాలన్నారు. ఎలాంటి పోరపాట్లు లేకుండ యల్ ఆర్ ఎస్ ప్రక్రియ పారదర్శకంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబందిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రామీణాబివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా కార్యనిర్వహణ ప్రణాళిక అధికారి శోభా రాణి,వివిధ మండలాల మండల అబివృద్ధి అధికారులు పాల్గోన్నారు.

## రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

### పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

చింతపల్లి, మేజర్‌న్యూస్ : రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ శివ సాయి కాటన్ జిన్నింగ్ మిల్ వద్ద సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై, పత్తి కొనుగోలు కేంద్రాన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సన్నలకు సైతం 500 రూపాయల బోనస్‌గా ఇస్తుందని తెలిపారు. కనీస మద్దతు ధరతో పత్తిని కొనుగోలు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరంగల్ డిక్లరేషన్ లో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం దేశంలో ఏ రాష్ట్రం చెయ్యని విధంగా మూడు దఫాలుగా రైతులకు సుమారు లక్ష రూపాయలు రుణమాఫీ చేసిన ఘనత మన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుంది అని అన్నారు. రైతు రుణమాఫీ కానీ వారు ఎవరు అధైర్య పడవద్దని, టెక్నికల్ ఇబ్బంది ఉన్న వారిని వ్యవసాయ శాఖ మంత్రి సిఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రుణమాఫీ అయ్యే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు.రుణమాఫీ కానీ వారికి కూడా త్వరలో వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దసరా కానుకగా రైతులు పండించే వరి ధాన్యానికి రూ. 500 బోనస్ ఇచ్చామని గుర్తు చేశారు. ప్రతిపక్షాలు అవాక్కులు చేవాక్కులు పేలుతూ రాష్ట్ర ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు దీనిని రాష్ట్ర ప్రజానికం చూస్తున్నారు ప్రజలు రెండు సార్లు కర్రు కాల్చి వాత పెట్టిన కూడా బుద్ధి లేకుండా ఫామ్ హౌస్‌లో కూర్చొని రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్య పెడుతన్నారు. మాజీ ముఖ్యమంత్రి ఫామ్ హౌస్ లో కూర్చొని విమర్శలు చేస్తూ సోషల్ మీడియా వేదికల ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారు, కానీ మన ప్రజా ప్రభుత్వం లో మన సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలకు ఎల్లప్పుడూ అందుబాటు ఉంటూ ప్రజా సమస్యల మీద సమయం కల్పిస్తూ వాటిని పరిష్కరిస్తున్న వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. ప్రజల కోసమే ప్రజల వద్దకు ప్రజాపాలన తీసుకువచ్చిన ఒక గొప్ప వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం. అలివేలు సంజీవరెడ్డి, వైస్ చైర్మన్, సెక్రటరీ వేణుగోపాల్ కుమార్, డైరెక్టర్లు, పాపిరెడ్డి, మండల పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన విభాగ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద

(మొదటిపేజీ తరువాయి)

62 53 క్యూసెక్కులు, ఎస్ఎల్బీసీ ద్వారా 2400 క్యూసెక్కుల నీటిని మొత్తంగా కలిపి 108782 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ నీటి విడుదల పూర్తిగా కృష్ణా నది పరివాహక ప్రాంతంలో పడే వర్షాల పైన ఆధారపడి ఉందని నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పనిచేయాలి

## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా పని చేయాలి అని బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య బిజేపీ శ్రేణులను కోరారు. బుదవారం మునుగోడు మండల కేంద్రంలోని బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ ఉపాధ్యక్షులు కర్నాటి శేఖర్, ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి నెల్లికంటి రమేష్ యాదవ్, యువమోర్చా మండల ప్రధాన కార్యదర్శి ఓడిగా స్వామి,దళిత మోర్చామండల ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల రాము పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమంలో రాష్ట్రాన్ని దేశంలోనే ముందు ఉంచుతాం

(మొదటిపేజీ తరువాయి)

ఈ సంవత్సరం రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు వేశారని ,10 లక్షల ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసే అవకాశం ఉందన్నారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలు సాగుచేసి రైతులు లాభాలు పొందవచ్చని, అంతేకాక ప్రభుత్వము ఆయిల్ పామ్ తోటలకు ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ సైతం అందిస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలు రావాల్సిన అవసరం ఉందని ,రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం ఆయిల్ ఫామ్‌లో దేశంలోనే ముందుండాలని మంత్రి ఆకాంక్షించారు. దేశంలో 70 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు పండించేందుకు అవకాశం ఉందని, రైతులందరూ ఆయిల్ పామ్ తోటలు వేసుకొని లబ్ధి పొందాలని కోరారు. రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులకు సేవ చేసే అవకాశం, రైతులకు అలాగే ప్రభుత్వానికి వారధిగా పనిచేసే అవకాశం మార్కెట్ కమిటీలకు ఉంటుందని అన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ కి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వం 150 కోట్ల రూపాయలతో కులమతాలకతీతంగా ఇంటెగ్రేటెడ్ హాస్టల్లను నిర్మిస్తున్నామని ,7 లక్షల కోట్ల రూపాయల అప్పులు ఉన్నప్పటికీ ప్రతి నెల మొదటి తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని అన్నారు. 70 కోట్ల రూపాయలతో ముకుందాపురం- ఆల్వాల్ రోడ్డుకు వచ్చే వారంలో టెండర్లు పిలవనున్నామని, నల్గొండ జిల్లాకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా 516 కోట్లు రోడ్లకు కేటాయించామని, గతంలో రహదారులను రెన్యువల్ చేసిన పాపాన పోలేదని, తాము వచ్చిన తర్వాత అన్ని రోడ్లను రెన్యువల్ చేస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం ఎస్ఎల్బిసిని 10 సంవత్సరాలు ఆపిందనితాము వచ్చిన తర్వాత తిరిగి ఎస్ఎల్బీసీ పనులు మొదలుపెట్టినట్టు వెల్లడించారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు మంచి పేరు తీసుకురావాలని, అలాగే సేవ చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని అన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు రావడం, అదేవిధంగా నూతన వ్యవసాయమార్కెట్ కమిటీ ఏర్పాటు చేయడం శుభ పరిణామమని అన్నారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులు బాగున్నప్పుడే అందరు బాగుంటారని, అలాంటి రైతు సంక్షేమం కోసం మార్కెట్ కమిటీలు పనిచేయడం సంతోషమని అన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. నిడమనూరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంపటి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బుసిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు మాట్లాడుతూ రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి సేవలందిస్తామని అన్నారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మాట్లాడారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొనగా, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయదేవి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్‌లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో

# పాఠశాల విద్యకు స్వర్ణయుగం

## ఎన్ఎస్‌యుఐ మునుగోడు మండల నాయకులు సోమగోనీ నవీన్ గౌడ్



మునుగోడు, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో పాఠశాల విద్యకు స్వర్ణ యుగం వచ్చిందని ఎన్ఎస్ యుఐ మునుగోడు మండల నాయకులు సోమగోనీ నవీన్ గౌడ్ అన్నారు.బుదవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుగోడును ఎడ్యుకేషన్ హబ్‌గా మారుస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గత ప్రభుత్వం మునుగోడును అన్ని రంగాలలో ధ్వంసం చేస్తే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యకు, మరియు వైద్యానికి పెద్దపీట వేస్తుందని ఆయన కొనియాడారు. 100 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల మునుగొడు నియోజకవర్గానికి రావడానికి కృషి చేయడంతో పాటు విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ ప్రజా ప్రతినిధులు అంతా ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎంఎల్‌ఏకి విద్య వ్యవస్థపైన అవగాహన కలిగి ఉండటంతో పాటు విద్యార్థులపై ఉన్న ప్రేమ విద్యావ్యవస్థ అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. రాబోయే మంత్రి వర్గ విస్తరణలో ఎంఎల్‌ఏ రాజగోపాల్ రెడ్డికి విద్యాశాఖ మంత్రిగా నియమిస్తే ఈ రాష్ట్రము మరియు మునుగోడు నియోజకవర్గం అంతా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా యుంగ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలో అత్యాధునిక టెక్నాలజీలతో చదువు అందించడమే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ అడుగులు వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నకరికంటి సాయికుమార్, పిట్టల అభినయ్, సోమగొని మహేష్,రావుల దిలీప్,ఉప్పునూతల రాకేష్ పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లికి హుండిని ప్రధానం చేసిన యువకుడు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని సింగారం గ్రామానికి చెందిన మునుగోటి వెంకటేశ్వర్లు గ్రామస్తుల ఆరాధ్య దైవమైన ముత్యాలమ్మ తల్లికి తన సొంత ఖర్చులతో హుండీనీ బుదవారం ప్రదానం చేశారు. ఆలయానికి వచ్చే భక్తులకు అందుబాటులో హుండీ లేకపోవడంతో ఇబ్బందులను గమనించిన యువకుడు ముత్యాలమ్మ తల్లికి హుండీనీ ప్రదానం చేయడం అభినందనీయం అని మునుగోటి వెంకటేశ్వర్లును పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సోమగోని నవీన్, కారింగు అనిల్, సోమగోని నగేష్, సరికొండ కృష్ణ, సోమగోని చందు, సోమగోని మధు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు సీఎం సహాయ నిధి ఓ వరం

## కాంగ్రెస్ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం లాంటిదని కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు అన్నారు. ఇటీవల మండల కేంద్రానికి చెందిన కొంత మంది అనారోగ్యంతో గురై ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొంది సీఎం సహానిధికి దరఖాస్తు చేసుకున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుదవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్దిదారులకు ఎంఎల్‌ఏ క్యాంప్ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మునుగోడు మండల అధ్యక్షుడు సాగర్ల లింగ స్వామీ, పోలే రాజు, తీర్పారి ఆంజనేయులు, సింగం గిరి, ఉడుత సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ ముందజ

(మొదటిపేజీ తరువాయి)

2 లక్షల రూపాయలు జమ చేస్తామన్నారు.2 లక్షల రూపాయలకు మించి రుణాలు తీసుకున్న వారికి కూడా రుణమాఫీ చేస్తామని, దేశంలో ఏ రాష్ట్రంలో చేయని విధంగా తమ ప్రభుత్వం ఒకే పంట కాలంలో పెద్ద మొత్తంలో 31 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. నల్గొండ జిల్లాలో ఎస్ఎల్బిసి టన్నేల్ ద్వారా జిల్లా అంతటికి సాగు నీరు అందిస్తామని తెలిపారు .రాష్ట్రంలో రైతుబంధు, పంటల బీమా, రైతు భరోసా ఇస్తామని తెలిపారు. రైతులు ఆయిల్ ఫామ్ తోటలను పెద్ద ఎత్తున సాగు చేయాలని, ఈ సంవత్సరం రాష్ట్రంలో రెండు లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ తోటలు వేశారని ,10 లక్షల ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ తోటలు సాగు చేసే అవకాశం ఉందన్నారు. ఆయిల్ పామ్ తోటల్లో అంతర పంటలు సాగుచేసి రైతులు లాభాలు పొందవచ్చని, అంతేకాక ప్రభుత్వము ఆయిల్ పామ్ తోటలకు ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ సైతం అందిస్తున్నదని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు .రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలు రావాల్సిన అవసరం ఉందని ,రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం ఆయిల్ ఫామ్ లో దేశంలోనే ముందుండాలని మంత్రి ఆకాంక్షించారు. దేశంలో 70 లక్షల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు పండించేందుకు అవకాశం ఉందని, రైతులందరూ ఆయిల్ పామ్ తోటలు వేసుకొని లబ్ధి పొందాలని కోరారు. రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులకు సేవ చేసే అవకాశం, రైతులకు అలాగే ప్రభుత్వానికి వారధిగా పనిచేసే అవకాశం మార్కెట్ కమిటీలకు ఉంటుందని అన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్‌కి పూర్తి సహకారం అందిస్తామన్నారు. ప్రభుత్వం 150 కోట్ల రూపాయలతో కులమతాలకతీతంగా ఇంటెగ్రేటెడ్ హాస్టల్లను నిర్మిస్తున్నామని ,7 లక్షల కోట్ల రూపాయల అప్పులు ఉన్నప్పటికీ ప్రతి నెల మొదటి తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామని అన్నారు. 70 కోట్ల రూపాయలతో ముకుందాపురం-ఆల్వాల్ రోడ్డుకు వచ్చే వారంలో టెండర్లు పిలవనున్నామని, నల్గొండ జిల్లాకు ఆర్ అండ్ బి శాఖ ద్వారా 516 కోట్లు రోడ్లకు కేటాయించామని, గతంలో రహదారులను రెన్యువల్ చేసిన పాపాన పోలేదని,తామ వచ్చిన తర్వాత అన్ని రోడ్లను రెన్యువల్ చేస్తున్నట్లు వెల్లడించారు. గత ప్రభుత్వం ఎస్ఎల్బిసిని 10 సంవత్సరాలు ఆపిందని తాము వచ్చిన తర్వాత తిరిగి ఎస్ఎల్బీసీ పనులు మొదలుపెట్టినట్టు వెల్లడించారు. నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు మంచి పేరు తీసుకురావాలని, అలాగే సేవ చేయాలని, ప్రభుత్వానికి మంచి పేరు తేవాలన్నారు. మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వారా సాగునీరు రావడం, అదేవిధంగా నూతన వ్యవసాయమార్కెట్ కమిటీ ఏర్పాటు చేయడం శుభ పరిణామమన్నారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మాట్లాడుతూ రైతులు బాగున్నప్పుడే అందరు బాగుంటారని, అలాంటి రైతు సంక్షేమం కోసం మార్కెట్ కమిటీలు పనిచేయడం సంతోషమన్నారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీకీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు జైవీర్ రెడ్డి మాట్లాడుతూ నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. నిడమనూరు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ, ఉపాధ్యక్షులు బుసిరెడ్డి శ్రీనివాస రెడ్డిలు మాట్లాడుతూ రైతులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండి సేవలందిస్తామన్నారు. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి మాట్లాడారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొనగా, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయదేవి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ,వైస్ చైర్మన్, డైరెక్టర్ లతో ప్రమాణ స్వీకారం చేయించారు.

# 30 క్వింటాల పిడిఎస్ బియ్యం పట్టివేత



నూతనకల్, మేజర్‌న్యూస్ : అక్రమంగా తరలిస్తున్న సుమారు 60 బస్తాలు ( 30 క్వింటాలు)ల పిడిఎస్ బియ్యాన్ని మండల పోలీసులు పట్టుకున్నట్లు తెలిపారు. బుధవారం ఎర్ర పహాడ్ ఎక్స్ రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా వెళుతున్న అశోక లేలాండ్ వాహనాన్ని ఆపి తనిఖీ చేసి అక్రమంగా మద్దిరాల మండలం నుండి ఆత్మకూరు మండలం పాతర్లపాడు గ్రామపంచాయతీ పరిధిలోని రైస్ మిల్‌కు తరలిస్తున్న 60 బస్తాలు పిడిఎస్ బియ్యాన్ని సరఫరా చేస్తున్న టిఎస్ 30 టి 3742 నెంబర్ గల అశోక్ లేలాండ్ వాహనంను స్వాధీన పరచుకుని నిందితుని అదుపులోనికి తీసుకున్నట్లు వారు తెలిపారు.పట్టుబడిన నిందితుడు బియ్యం గతంలో సివిల్ సప్లై వారు సీజ్ చేసిన బియ్యాన్ని వేలంపాటలో కొనుగోలు చేసి తీసుకెళ్తున్నామని కొన్ని పత్రాలు చూపించగా వాటిపై అనుమానంతో సంబంధిత సివిల్ సప్లై అధికారులకు తెలు పగా వారు వీటివి నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలిస్తున్నారని తెలుపగా వారి ఆదేశానుసారం కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. దీనికి సంబంధించిన నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సీఐ శ్రీను, ఎస్ఐ మహేంద్రనాథ్, స్పెషల్ బ్రాంచ్ తండు రవికుమార్ గౌడ్, హెడ్ కానిస్టేబుల్ మల్లయ్య, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# వ్యక్తి అదృశ్యం

చివ్వేంల, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని ఉంద్రుగొండ గ్రామానికి చెందిన అంబటి యల్లయ్య (45) అనే వ్యక్తి 10 రోజులుగా కనపడట్లేదని అతని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బుధవారం గ్రామంలో యల్లయ్య ఇంటి ఎదుట నిరసన తెలిపారు. అంబటి యల్లయ్య తల్లిదండ్రులు సుగుణమ్మ, అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం. మా కోడలు అంబటి సైదమ్మ మా గ్రామంలో ఒక వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకొని గత పది సంవత్సరాలుగా మా కుమారుడిని వేధిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పెద్దల సమక్షంలో పలుమార్లు పంచాయతీ పెట్టి తమ తీరు మార్చుకోవాలని హెచ్చరించినా వినకుండా ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు. ఈనెల 6 తేదీన మా కోడలు సైదమ్మ యల్లయ్య ను వెంటబెట్టుకొని సూర్యాపేటలోని ఓ బ్యాంకులో వ్యవసాయ రుణం రూ.లక్షన్నర తీసుకోని తన ప్రియుడితో కలిసి నా కుమారుడు చంపేశారని ఆరోపించారు. ఈ విషయమై మండల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తే ఎవరు పట్టించుకోవట్లేదన్నారు. తమ కుమారుడు చనిపోయాడో బతికున్నాడో తక్షణమే విచారణ చేపట్టి వివరాలు వెల్లడించాలని గ్రామస్తులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. చుట్టుపక్కల వాళ్లతో పాటు బంధువుల ఇళ్లలో వెతికినప్పటికీ తన కుమారుడి ఆచూకీ దొరకడం లేదని సుగుణమ్మ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇదే విషయమై ఎస్ఐ వెంకటరెడ్డిని వివరణ కోరగా ఈనెల ఆరో తేదీన ఫిర్యాదు అందిందని ఫిర్యాదు పై విచారణ చేస్తున్నామని ఎల్లయ్య ఆచూకీ త్వరలోనే కనుక్కుంటామని తెలిపారు.

# నూతన ఉపాధ్యాయులు విధుల్లో చేరిక

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి డీఎస్సీ 2024 ద్వారా ప్రభుత్వం ఇటీవల చేపట్టిన నియామక ప్రక్రియలో భాగంగా ఉపాధ్యాయులుగా నియమించబడ్డ 13 మంది ఉపాధ్యాయులు బుధవారం మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓ మాలతి విధుల్లో చేర్చుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా విధుల్లో చేరిన ఉపా ధ్యాయిని ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మం డల ప్రధానోపాధ్యాయులు మంజూష రాణి, స్వరూపారాణి, బాలమణి, సత్యం, సుజాత, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఇటికెల మల్లేశం, బిక్షమయ్య, అశోక్, మహేష్, శ్రీశైలం, విష్ణు, సంపత్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రతి గ్రామాన్ని మిషన్ భగీరథ నీటి విడుదల చేయాలి

## ఆర్‌డబ్ల్యూ ఎస్‌డిఇఇ ప్రశాంత్ కుమార్



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : క్షేత్రస్థాయిలో ప్రతి గ్రామాన్ని మిషన్ భగీరథ నీటిని విడుదల చేయాలి ఆర్ డబ్ల్యూ ఎస్ డి ఇ ఇ ప్రశాంత్ కుమార్ అన్నారు. బుదవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజులపాటు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా బుధవారం హ్యాండ్ బోర్ రిపేర్ గురించి శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏఈఈలు అనంత్ రెడ్డి, గణేష్, ప్రజ్ఞ, టి ఓటిట్రైనర్స్ రాంప్రసాద్, లక్ష్మీపతి, మిషన్ భగీరథ హెల్పర్స్ కనక శ్రీనివాస్, కొంతం నర్సింలు, సొన్నాయుల సత్తయ్య, చిలుక అంజయ్య, మండలంలోని అన్ని గ్రామాల మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

# ఏడు క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ : మండలంలోని మేడారం గ్రామంలో రేషన్ బియ్యం లబ్ధిదారుల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసి మిర్యాలగూడకు చెందిన పర్వతం శ్రీనుకు ఏడు క్వింటాల రేషన్ బియ్యాన్ని అమ్ముతున్న ఆంధ్రప్రదేశ్‌లోని మాచర్లకు చెందిన పాలకుర్తి రమణను పట్టుకున్నట్లు నేరేడుచర్ల ఎస్ఐ ఎ.రవీందర్ నాయక్ తెలిపారు. ప్రస్తుతం ఆమె మిర్యాలగూడలోని తాళ్లగడ్డలో నివాసం ఉంటుందని, మేడారం గ్రామంలోని ఒక ఇంటిలో నిల్వ ఉంచిన రేషన్ బియ్యాన్ని స్వాధీనం చూసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చెప్పారు.

# జన సేవా సమితి ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం

చివ్వేంల, మేజర్‌న్యూస్ : సమగ్ర కుల గణన వెంటనే చేయాలని జన సేవా సమితి సంఘం ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం, జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ల రోడ్‌లో బుధవారం శ్రీనిధి జూనియర్ కళాశాలలో తగుళ్ళ జనార్ధన్ యాదవ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ వూర రామూర్తి పాల్గొని మాట్లాడారు. సమగ్ర కుల గణన వెంటనే చేయాలని, బీసీ కమిషన్ వెంటనే విధివిధానాలు మీడియా ద్వారా విడుదల చేయాలని అన్నారు. బహుజనుల సమస్యలు రోజు రోజు అధికమైపోతున్నాయి ఇవి తగ్గాలంటే గ్రామాలలో ఉన్న బెల్ట్ షాపులను వెంటనే బందు చేయించాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇడబ్ల్యూఎస్ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసిలలో ఉన్న పేదలకు అన్యాయం జరుగుతుంది. ఈ అన్యాయం జరగకుండా ఉండాలంటే ఇడబ్ల్యూఎస్‌ను రద్దు చేయాలని అన్నారు. సమగ్ర కుల గణన జరిగిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. సభాధ్యక్షులు మాట్లాడుతూ సమగ్ర కుల గణన న్యాయబద్ధంగా జరగాలి, త్వరగా జరగాలి అన్నారు. బహుజనులు చైతన్య వంతులు, రానున్న రోజుల్లో మనమే రాజ్యాలను పరిపాలించేది ఉంటది కనుక రాజ్య విద్యలు నేర్చుకోవాలని బహుజనులకు పిలుపునిచ్చారు. త్వరలో సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి బహుజన మహా సభను లక్ష మందితో ఏర్పాటు చేయబోతున్నామని, ఈ జరగబోయే సభకు బహుజనులు తండోపతండాలుగా కదిలి వచ్చి విజయవంతం చేసి మన చైతన్యాన్ని, మన మేదస్సును ఈ అగ్రవర్ణాల కు తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ధరావత్ నాగేందర్ నాయక్ లంబాడ హక్కుల పోరాట సమితి సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ ఉద్యమకారులు గుండాల సందీప్, విద్యార్థి జన సమితి జిల్లా అధ్యక్షులు బొమ్మగాని వినయ్ గౌడ్, యాదవ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు వీరన్న యాదవ్, ఆర్‌విఎస్‌పి జిల్లా అధ్యక్షులు చామకూరి మహేందర్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర అధికార ప్రతినిధి పచ్చిపాల ఎల్లేష్, బీసీ విద్యార్థి సంఘం పెన్‌పహాడ్ మండల అధ్యక్షులు దుబాని మల్లేష్, నాగరాజ్, సాయి, మహేష్, గోవర్ధన్, రాజు, వీరబాబు, నాగు, రవి, సందీప్ పాల్గొన్నారు.

# ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రులు

(మొదటిపేజీ తరువాయి)

ఇది వరకే 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తూ వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ఈ నెలాఖరు నాటికి తెల్ల కార్డులు లేని 4 లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో రుణమాఫీ డబ్బులు ఘమచేస్తామని తెలిపారు. 2 లక్షల రూపాయల పైన రుణాలు ఉన్న రైతులకు కూడా రుణాలు మాఫీ చేసేందుకు షెడ్యూల్ ప్రకటిస్తామని, ఎట్టి పరిస్థితులలో ఈ పంట కాలంలోనే 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీని చేసి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు. దీంతోపాటు ,పంట కాలానికి 7500 రూపాయల రైతు బంధు ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా రైతు బంధు ఇస్తామని వెల్లడించారు. అలాగే ఈ సంవత్సరం నుండే రైతు పంటల బీమా ను సైతం అమలు చేస్తామని, రైతులు ఏ పంట వేసిన ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతు పంట బీమా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో భాగంగా రైతులు ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, పత్తి ని సైతం అలాగే తేవాలని, ఈ సంవత్సరం తెలంగాణలో కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండి దేశానికి అన్నం పెట్టే విధంగా తెలంగాణ తయారుకానుందని తెలిపారు. జనవరి నుండి రేషన్ కార్డుల ద్వారా అందరికీ సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, అందుకే సన్న రకాలకు మద్దతు ధర తో పాటు, 500 రూపాయల బోనస్ వస్తుంది అని అన్నారు. ఆయిల్ ఫామ్ వల్ల మంచి లాభాలు, దిగుబడి ఉన్నందున రైతులు ఆయిల్ ఫామ్ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, నల్గొండ జిల్లాలో ఈ సంవత్సరం 10 వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ వేసారని ,ప్రతి ఎకరాకు లక్షన్నర నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆయిల్ ఫామ్ ద్వారా ఆదాయం వచ్చే అవకాశం ఉందని, అందువల్ల రైతులు ఆయిల్ పామ్ తోటలు వేయాలని ఆయన కోరారు. ఇంకా 70 లక్షల ఎకరాలలో పామాయిల్ తోటలు వేసే అవకాశం ఉందని, 5 సంవత్సరాలలో తెలంగాణలో 10 లక్షల ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేయాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. కరీంనగర్, మెదక్, మహబూబ్నగర్లలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేస్తున్నామని, తర్వాత నల్గొండలో ఫ్యాక్టరీ కట్టిస్తామని వెల్లడించారు. రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ రైతులకు న్యాయం చేసేందుకు, రైతు సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని తెలిపారు. రైతు రుణ మాఫీ లో భాగంగా ఇప్పటి వరకే 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడం జరిగిందని, నల్గొండ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యం పండుతుందని,రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే 24 గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు. ఎస్ ఎల్ బి సి వద్ద గతంలో బత్తాయి కోసం నిర్మించిన షెడ్డులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. అనంతపూర్ తర్వాత నల్గొండ జిల్లాలోనే అత్యధికంగా బత్తాయి సాగు జరుగుతుందని ,సుమారు 50000 ఎకరాలలో బత్తాయి సాగు చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భాగంగా నల్గొండ జిల్లాలో 375 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకే 152 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని, ఈ వారం చివరి వరకు అన్ని కేంద్రాలు ప్రారంభిస్తామని, కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు,తూకం యంత్రాలు, లారీలు,హమాలీల వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎంపీడీవో, ఏపిఎం, అసిస్టెంట్ రిజిస్ట్రార్‌ల ద్వారా ప్రతి కేంద్రానికి ఒక ఇన్చార్జి ఏర్పాటు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తూ రైతులకు ఇబ్బంది లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. పత్తి కొనుగోలులో భాగంగా జిల్లాలో 24 జిన్నింగ్ మిల్లులు ఉండగా, రెండు కేంద్రాలు పెండింగ్లో ఉన్నాయని, ఈ సంవత్సరం 3,52,000 మెట్రిక్ టన్నుల పత్తి మార్కెట్‌కి వస్తుందని అంచనా వేయడం జరిగిందని ,బుధవారం నుండి జిల్లాలో పత్తి కొనుగోలును ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వేర్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగేశ్వరరావు, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోనిరమేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్, స్థానిక కౌన్సిలర్ అలివేలు, డిసిసిబి డైరెక్టర్ సైదులు, పిఎసిఎస్ డైరెక్టర్లు, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్,మార్కెటింగ్ జిల్లా అధికారి ఛాయా దేవి, ఆర్డీవో శ్రీదేవి, డిఎస్పీ శివరాం రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన మంత్రులు





హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ హాజరైన మంత్రులు నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి శేఖర్ రెడ్డినీ మార్కెట్ అధికారి ఛాయాదేవి ప్రమాణ స్వీకారం చేయించడం జరిగినది. మంత్రి మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం, రైతాంగానికి చేయాల్సిన అన్ని పనులను తమ ప్రభుత్వం చేస్తుందని తెలిపారు. రైతుల రుణమాఫీలో భాగంగా ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ జమ చేయడం జరిగిందని ,మరో 20 లక్షల మంది రైతులకు దీపావళి లోపు రుణమాఫీ నిధులను వారి అకౌంట్లో జమ చేస్తామని తెలిపారు. అదే విధంగా 2 లక్షలు కన్నా పైన రుణాలు తీసుకున్న వారికి కూడా షెడ్యూల్ ప్రకటించి ఎవరెవరికి ఎప్పుడు రుణమాఫీ నిధులు జమ చేయాలో ముందే తెలియజేస్తామని మంత్రి తెలిపారు. పంటల భీమా, రైతు భరోసా సైతం తమ ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ఒకవైపు రైతు సంక్షేమం, ఇందిరమ్మ ఆరు గ్యారెంటీలతోపాటు, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్ గా తీర్చిదిద్దుతామన్నారు. చేసుకుని లాభం పొందవచ్చు అని, అంతేకాక ప్రభుత్వం ఎకరాకు 50 వేల రూపాయల సబ్సిడీ సైతం ఇస్తుందని మంత్రి తెలిపారు. సమావేశానికి హాజరైన మరో మంత్రి ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ దేశానికి వెన్నెముక రైతు అని,,అలాంటి రైతుకు సేవ చేసే అవకాశం నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీలకు వచ్చిందని,అందువల్ల హాలియా నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ బాధ్యతగా పనిచేసి రైతులకు సేవ చేసుకోవాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల రూపాయల అప్పుకు వడ్డీ కడుతూనే ముందుకు సాగుతున్నదని, గత ప్రభుత్వం కాళేశ్వరం పేరుతో ప్రాజెక్ట్ కట్టడం, కూలిపోవడం జరిగిందని, అంతేకాక ప్రతినెల 15, 20 తేదీలలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఇచ్చేదని, అలాంటిది తాము ప్రతినెల మొదటి తేదీన జీతాలు ఇస్తున్నామని, 18 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామని,ఒక్కొక్కటి 150 కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ హాస్టళ్ళు నిర్మిస్తున్నామని, 500 రూపాయలకే ఎల్పిజి గ్యాస్ ఇస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించామని ,ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వనున్నామని, ఇందిరమ్మ కమిటీలను వేస్తున్నామని, నాగార్జునసాగర్‌కు అవసరమైతే తనకోటతో పాటు, ఇన్చార్జి మంత్రి వర్యులు, ఎమ్మెల్యే కోటాతో కేటాయించినదానికంటే అదనంగా ఇండ్లు ఇస్తామని తెలిపారు. 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసామని, ఎస్ ఎల్బిసి సొరంగం పనులకు సంబంధించిన మిషన్ చెడిపోతే అందుకు సంబంధించిన విడి భాగాన్ని అమెరికా నుండి తెప్పించి పనులు మొదలు పెట్టించి రెండు సంవత్సరాలలో పూర్తి చేస్తామని తెలిపారు.నల్గొండ పార్లమెంట్ సభ్యులు రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ హాలియా మార్కెట్ కమిటీకి ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ, సహకారాలు అందిస్తామని, ప్రభుత్వానికి, మార్కెట్ కు, రైతులకు మంచి పేరు వచ్చేలాగా మార్కెట్ కమిటీ కృషి చేయాలని పిలుపునిచ్చారు నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ హాలియా చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ చంద్ర శేఖర్ లు మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, రైతుల సంక్షేమానికి ఎల్లప్పుడూ పాటుపడతామని తెలిపారు. నాగార్జునసాగర్ ఎమ్మెల్యే జయ వీర్ రెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడుతూ హాలియా వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతులకు అండగా నిలబడి అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణగిరి వెంకటేశ్వర స్వామికి “నిత్య కళ్యాణమహోత్సవం”



భువనగిరి మేజర్‌న్యూస్ఃస్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములచే నిత్య కళ్యాణమహోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వర్ణగిరి నిత్య నూతన వధూవరులైన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని పట్టు పీతాంబరాలను ధరింపజేసి మణిమయ శోభిత స్వర్ణాభరణాలతో సుగ్ధ భరిత పుష్పమాలలతో ఆలంకరించి శ్రీ వారి వైభవోత్సవ మండపం నందు శ్రీ స్వామి వారి నిత్య కళ్యాణమహోత్సవంను అర్చక స్వాములు ఘనంగా నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారి కళ్యాణమహోత్సవంను తిలకించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఉదయం 11 గంటలైన డ్యూటికి రాని డాక్టర్లు


– కొడారి వెంకటేష్



భువనగిరి, మేజర్‌న్యూస్ ః యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటి డాక్టర్లు ఉదయం 11 గంటలైన సమయానికి రావడంలేదూ అని సామాజిక వేత్త మరియు వినియోగదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కొడారి వెంకటేష్ అన్నారు. బుదవారం సదరం క్యాంపు సందర్భంగా అధికారులు కనీస సౌకర్యాలను కూడ ఏర్పాటు చేయలేదూ అని,జిల్లా నలుమూలల నుండి వికలాంగులు ఆసుపత్రికి వస్తే, వారు కూర్చోవడంకోసం కుర్చీలు కాని,బెంచీలు కాని, త్రాగుటకు మంచి నీరు కాని అందుబాటులో ఉంచలేదూ అని అన్నారు. అందుకు సంబందించిన డ్యూటి డాక్టర్లు ఉదయం 11 గంటలు అయిన ఆసుపత్రికి రాలేదూ అని తెల్పారు. వికలాంగులు గంటల తరబడి నిలబడాల్సిన అవసరం ఏర్పాడినదని తెల్పారు.

## హెూమం నిర్వహిస్తున్న పూజారులు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన.



## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలి

కోదాడ, మేజర్‌న్యూస్ : క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని, విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని టీపీసీసీ డెలికేట్ మెంబర్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డిఅన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో మహేంద్ర యూత్ అధ్యక్షులు లాజర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ నియోజకవర్గ స్థాయి బాక్స్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులను అందజేసి మాట్లాడారు.నేటి యువత క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని క్రీడల్లో రాణించాలన్నారు.ఓటమి విజయానికి నాంది అని క్రీడాకారులు గెలుపు, ఓటమిలను సమానంగా స్వీకరించాలన్నారు. నియోజకవర్గ స్థాయిలో జరిగిన ఈ పోటీల్లో ప్రథమ బహుమతి కోదాడకు చెందిన మహేంద్ర యూత్ అండ్ టీం, ద్వితీయ బహుమతి లగాన్ అండ్ టీం, తృతీయ బహుమతి పోలీస్ టీం, నాలుగవ బహుమతి క్యాంప్ టీంలు గెలుపొందాయి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, మహేంద్ర యూత్ అధ్యక్షులు లాజర్, పంది తిరపయ్య, కర్ల సుందర్ బాబు, నాగరాజు,షేక్ మస్తాన్, షేక్ అలీమ్, అబ్బు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన ఇడెం శ్రీనివాస్

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని బోగారం గ్రామంలో గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు వనం చక్రపాణి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు ఇడం శ్రీనివాస్, చక్రపాణి మృతదేహాన్ని సందర్శించి మృత దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులు తన ప్రగాఢ సానుభూతి తెలిపి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు కోడి పాండునాథ్, జెల్ల యాదగిరి,మండల ఉపాధ్యక్షులు గంజి రంగయ్య, పద్మశాలి సంఘం మాజీ సహాయ కార్యదర్శి పున్న వెంకటేశం పాల్గొన్నారు.